# ఇదిమరో సీతకథ

కె.వి.వి. బ్రహ్మానందరావు

లంచ్ పూర్తి చేసి సీటులో కూర్చుని పత్రిక చూస్తున్నాను. రాజు హడావిడిగా వచ్చి నిలబడ్డాడు. అతడు ఎంత హడావిడిగా వచ్చాడో చెప్పేకన్నా అతని గురించి చెప్పడం బాగుంటుంది. ఇరవై ఎనిమిది సంవత్సరాల వయస్సుగల రాజు కాస్తో, కూస్తో అందగాడు. ఆ విషయం అతనికి తెలుసు కాబట్టి మాటలలోనూ, ముఖంలో నూ. నడకలోనూ అప్పుడప్పుడు తన అందం తాలూకు చిహ్నాలను ప్రదర్శిస్తూ ఉంటాడు పైగా మనిషి ఎప్పుడూ నీట నెస్ మెయింటెన్ చేస్తాడు. దీనివల్ల ఎవరికి హానిలేదుకాని హానికరమైన గుణం ఒకటి అతనిలో ప్రత్యేకమైనది ఉంది. అది ఏమిటంటే ఆడపిల్ల స్నేహంకోసం అర్రులు చాపడం, వాళ్ళ గురించి కలలు కని వాళ్లు ఎప్పుడూ ఆలోచించలేని అనారోగ్యమైన ఆలోచనలకు అందంగా రూపకల్పన చేసి కథలుగా సృష్టిస్తాడు. ఆఫీసు అన్నాక ఆడపిల్లలు లేకుండాను, అందులో పెళ్ళికాని పిల్లలు లేకుండా అసలుండరు.



మసుగు లోస్తూ. అతడి అవసరాలకు ఆవేశాలకు శరీరాన్ని తృణప్రాయంగా అర్పించుకుంటూ మనుగడ సాధించేది కూడా స్త్రీయే. యింతగా మగవాడి జీవితంలో యిన్ని రూపాలుగా అల్లుకున్న స్త్రీపట్ల సరైన విలువ, గౌరవం లేనేలేవు సరికదా ఏదో చులకన భావం-ఉదాసీనత.

మా ఆఫీసువాళ్ళు కొత్తగా ఓ బిల్డింగ్ కడుతున్నారు. దానికి కొంత మెటీరియల్ కావలసి వచ్చి ఉదయమే బజారుకు వచ్చాను. తిరిగి పని పూర్తి చేసుకుని ఆఫీసుకు చేరేటప్పటికి మధ్యాహ్నమయింది. రూమ్‌లో అడుగు పెట్టేసరికి ఎదురుగా ఉన్న కుర్చీలో మాల కూర్చుని వుంది. నన్ను చూసి విష్ చేసింది. మాల ఆమె శరీర రంగుకు నప్పేడే ఆకుపచ్చని చీర, అదే రంగు జాకెట్టులో క్రొత్తగా కనిపిస్తుంది. మెడలో స్నేప్ కలర్ పూసలదండ అందానికి అలంకారంగా వుంది. అతి నాజూగ్గా ఉన్న ఆమె ఓ విరిసిన పువ్వులా ఉంది.

నేను సీటులో కూర్చున్న తరువాత "మీ గురించే వెయిట్ చేస్తున్నాను సార్" అంది. చేతిలోని హేండ్‌బాగ్‌ను తెరచి అందులోనుంచి ఒక కవరును పైకితీసింది.

"నా మేరేజ్ అండి. మీరు తప్పకుండా రావాలి" అంటూ కవరును నాకిచ్చింది. ఆ మాటకు ఆశ్చర్యపడ్డాను. నా ఆశ్చర్యాన్ని కనపరచనీయకుండా "కంగ్రాట్యులేషన్. ఏమిటి అసలు కనీసం మాటకూడా చెప్ప లేదు, ఒకేసారి వెడ్డింగ్ కార్డుయిచ్చి సర్‌ప్రయిజ్ చేద్దామనుకున్నారా" అన్నాను.

"అబ్బే అదేంలేదండి. బాగా వ్యవధి తక్కువ అయిపోయిండి, ముందుగా మీకు చెప్పాలనే అనుకున్నా కాని వీలుపడింది కాదు" అంది కాస్త బాధగా.

'దానికే ముందండి ఊరుకే' అన్నాను. 'టేక్‌యిట్ ఈజీ'

మాల ఏదో ఆలోచిస్తున్నట్టు కూర్చుండిపోయింది. కవరునుంచి కార్డును పైకితీశాను. వధువు మాల. వరుడు సుదర్శనం ఎమ్.ఏ. ఆదివారం ఉదయం వెంకటేశ్వరస్వామి ఆలయంలో పెళ్ళి. పెళ్ళికి యింకా మూడు రోజుల వ్యవధి ఉంది.

'ఏమిటి అంత ధీర్ఘంగా ఆలోచిస్తున్నారు?" నవ్వుతూ అడిగాను.

"అదేనండి ఎన్నిరోజులు లీవు పెడితే బాగుంటుందని... పది రోజులు సరిపోతుందంటరా?" అమాయకంగా ఉంది ఆ ప్రశ్న.

"మరో నాలుగు రోజులు ఎక్కువ పెట్టండి. మరిప్పుడు కాకపోతే యింకెప్పుడు సెలవు వాడుకుంటారు?". నా మాటకు సిగ్గుపడి చిన్నగా నవ్వింది. ఆ నవ్వు వేయి విరబూసిన గులాబీలు గాలికి కదిలినంత అందంగా ఉంది, ఆ నవ్వును పంచుకుంటూ జీవితం అంతా ఆమెతో నడిచే వరుడు ఎంత అదృష్టవంతుడో, అనుకున్నాడు.

"ఇంతకీ ఆయన గురించి చెప్పారు కాదు." నా మాటకు మాల ముఖంలో అస్పష్టమైన నీడలు లీలగా కదిలాయి. భాషకు భావానికి అందని సన్నటినిట్టూర్పును విడిచి 'మీకు సావకాశంగా తరువాత చెపుతాను. రెండు రోజులనుంచి మా నాన్నగారికి వంట్లో బాగుండడం లేదు. అన్ని పనులు నేనే స్వయంగా చూసుకోవలసి వస్తుంది .. మీరు మ్యారేజికి తప్పకుండా రావాలి సార్" అంది.

'అలాగే' అన్నట్టు తలూపాను. మరి కాస్సేపు కూర్చుని వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిన తరువాత ఆమె గురించి ఆలోచించడం మొదలుపెట్టాను. ఇంత హఠాత్తుగా ముహూర్తం పెట్టడానికి కారణం ఏమైనా ఉందా? పైగా ఆమె ఏదో బాధపడుతున్నట్లుగా ఉంది. ఈ పెళ్ళి ఆమెకు యిష్టం లేదా? ఒకవేళ ఎవరినైనా ప్రేమించిందా? — ప్రశ్నలకు సమాధానం వెదుకుతూండగానే రాజు వచ్చి నిలబడ్డాడు. అతనిని చూసి కూడా చూడనట్టు ఫైలు చూస్తున్నాను. కాస్సేపు అసహనంగా నిలబడి "మాల పెళ్ళట....?" ఒక్క వాక్యంలోను తను నింపగలిగినంత వ్యంగ్యాన్ని నింపి మరీ అన్నాడు.

"ఏం. నీకు ఇష్టంలేదా"?

"ఛా ఛా నాకు ఇష్టం లేకపోవడమేమిటి" మనిషి తడబడి... "కానీగాని ఒక మాట చెప్పు ఇంతకీ వరుడు అతడేనా?"

ఆ అతడెవరో అర్థం కానట్టు చూశాను. ఒక విషపు నవ్వు నావైపు వదిలి "అదే మొన్న జగదాంబలో మాల ప్రక్కన కనిపించిన మనిషి..." అతడు మాట పూర్తి చేయకముందే "చూడు రాజూ అతడు జగదాంబలో కనిపించాడో, జయవాణిలో కనిపించాడో నాకు అనవసరం. నిజానికి వరుడు పేరు తప్పించి మరో సంగతి అతని గురించి తెలియదు. అది అయినా వెడ్డింగ్ కార్డులో ఉండబట్టి" అన్నాను.

ముక్తసరిగా ఉన్న నా జవాబు విని రాజు ముఖం చిట్లించుకుని వెళ్ళిపోయాడు. అతడు వెళ్ళింతరువాత హాలులో మాటలు వినిపించాయి. "ఏరా మాల జగదాంబలో కనిపించిన మనిషినే పెళ్ళాడుతుందిరా?"

"ఏమిటో ఆ గ్యారంటీ"

"చూద్దాం"

"పందెం"

"ఓ యస్ - పందెం"

అసలు పెళ్ళిరోజుకోసం ఆడపిల్ల వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటుందని చాలా సార్లు కథలలో చదివానుగాని, జరగబోయే పెళ్ళి కోసం ఇతరులు ఇంత ఆత్రుతతో కొట్టుకు చావడం నేను ఎక్కడా చదవలేదు.

అందరూ ఎదురు చూసే ఆ రోజు రానే వచ్చింది. ముహూర్తం టైమ్‌కు కొంచెం ముందుగా వెళ్ళాలనుకున్నా కాని వీలు పడింది కాదు. స్టేట్ బ్యాంకు దగ్గర బస్సు దిగేసరికి పదిన్నర దాటింది. పెళ్ళి పది గంటల పది నిముషాలకు. గబగబా నడిచి వెంకటేశ్వర స్వామి గుడికి చేరాను. అప్పుడే కొంతమంది పెళ్ళికి వచ్చినవాళ్లు తిరిగి వెళ్ళిపోతున్నారు. నా ఆలస్యానికి తిట్టుకుంటూ గుడి పైకి ఉన్న మెట్లను ఎక్కే ప్రయత్నంలో ఉన్నాను

"రావ్‌గారు ఆలస్యం అయిపోయారు." ఆ మాట వచ్చిన వైపు చూశాను. మెట్లను

కేంద్ర,
రాష్ట్ర మంత్రులకు
మా ఆహ్వానము

కాయకల్ప చికిత్స పేర మేము ఒక చికిత్సా విధానము రూపొందించినాము. హృదయము, ఊపిరి తిత్తులు, పైత్యకోశము మొదలగు అంతరావయవములు కన్నాలు పడకుండా వుంచే ఈ వైద్యము పొందవచ్చును. 3 లేక 4 మాసములలో ఈ చికిత్సవల్ల దేహములోవున్న అన్ని వ్యాధులు తొలగిపోవుటయేగాక, సగము వయస్సు కలిసివచ్చును. అనగా 60 సంవత్సరములవారు ఈ చికిత్స పొందిన 30 సంవత్సరముల ప్రాయములో వారికి వున్న యవ్వనము కలుగును. మీరందరుగాని లేక మీలో కొందరుగాని ఈ వైద్యము పొంది ఇందలి సత్యమును దేశమునకు తెలియజేయించమని కోరుచున్నాము.

ఇట్లు,
వివేకానంద
కార్యదర్శి
శ్రీ యోగాశ్రమం
పెద వాల్తేరు (పోస్టు)
విశాఖపట్నం-3.

అనుకుని ఉన్న పందిళ్ల కొట్టుకు ఎదురుగా నిలబడ్డ రాజా బృందం కనిపించింది. వాళ్ళంతా దరికళ్లలో నూతనోత్సాహం ఉప్పొంగిపోతుంది. ఆనందం వాళ్ళ పెదవులమీద నాట్యమాడుతుంది. ఆ స్థితిలో ఉన్న వాళ్ళను చూసి కొంత ఆశ్చర్యపడి పలకరింపుగా ఒక నవ్వు నవ్వాను. వాళ్ళను దాటి నాలుగు మెట్లు ఎక్కానో లేదో వెనుక నుంచి ఒకేసారి నవ్వులు వినిపించాయి. ఎవరో జోకు వేసి ఉంటారనుకున్నాను. కాని అంతలోనే పాపం అందగత్తెనని తెగ విరగబడిపోయేది ఆఖరుకు ఎలాంటి మొగుడిని కట్టుకుందో? అది రాజా గొంతుక. అతడన్న మాట కేవలం మాలను ఉద్దేశించి అన్నదనేది సుస్పష్టం. వరుడు సుదర్శనం రాజాకు నచ్చకపోవచ్చు- అంత మాత్రాన ఒక ఆడపిల్ల పట్ల అమర్యాదగా, హీనంగా మాట్లాడడానికి మనస్సు ఎలా ఒప్పిందో అర్థం కాలేదు నాకు. రాజా అన్న దానికి అందం, మంచి అవయవ పోషం ఉన్న మాల తన కాముకత్వానికి బలి కాకుండా మరొకరిచేత మెడలో తాళికట్టించుకుందనే దుగ్ధ తప్ప మరో కారణం కనిపించ లేదు.

నేనడుగు పెట్టేసరికి కల్యాణమండపం చాలా తక్కువ మందితో ఉంది. మండపంలో ఉన్న కళ్యాణ వేదిక రంగురంగుల కాగితాలతో ప్రత్యేకంగా అలంకరించబడి ఉంది.

పాపులను, పవిత్రులను సమానంగా బ్రోచే కరుణా హృదయుడు, కలియుగ వైకుంఠ నివాసి అయిన శ్రీనివాసుని నిలువెత్తు విగ్రహం ముందు నవ వధూవరులు వినమ్రులై కూర్చుని ఉన్నారు. పీటలమీద కూర్చున్న మాల నన్ను చూసి పలకరింపుగా నవ్వింది. ఆమె ప్రక్కనున్న సుదర్శనం మాల అందానికి ఏ మాత్రం తీసిపోని విధంగా ఉన్నాడు. చెంపల వరకూ ఉన్న పెద్ద కళ్లు, విశాలమైన నుదురు, బలంగా కొనతేలిన పొడవాటి ముక్కు, హుందాగా కనిపించే కోరమీసం మాల అందానికి జతగా నిలబడతాయి. జీవిత భాగస్వామి ఎన్నికలో మాల అభిరుచి ఏమిటో అర్థమైంది.

మరో పది నిమిషాలలో మిగిలిన పెళ్ళి తంతు కూడా ముగిసింది. పీటల మీద కూర్చున్న మాలను ఒక ముత్తయిదువ లేవదీస్తుంది. ఆమె ప్రక్కన కూర్చున్న సుదర్శనం కూడా ఆమెతోపాటు లేస్తూ ముందుకు పడబోయాడు. అలా పడబోయే సుదర్శనంను మాల తన చేతితో పట్టుకుంది. ఇంతలో ఎవరో చేతి కర్రను అందించారు. ఆ కర్ర అందుకుని సిగ్గుతో లేచి నిలబడ్డ సుదర్శ

---


## మీరు చదివిన మొదటి మూడు నవలలపై బ్యాలట్ పోటీ!




మీరు బ్యాలెట్ పత్రాలు పంపవలసిన ఆఖరు తేదీ
31-8-75

ఈ ప్రకటన కత్తిరించి పోస్టులో పంపండి.

ఏప్రిల్ 1975 నవల
**హాలాహలంలో అమృతం**
కొలిపాక రమామణి

మే 1975 నవల
**మంచు పలకి**
వంశీ

జూన్ 1975 నవల
**పుత్తి**
ఆలేటి నాగమణి

పై మూడు నవలలను చదివాను.
వీటిలో ____________________
నవలా ప్రియదర్శిని పథకంలో రు. 1116/— బహుమతికి యోగ్యమైనదిగా భావించి ఓటు చేస్తున్నాను.
సంతకం ____________________
అడ్రసు ____________________
____________________

పై మూడు నవలల్లో ఒక నవల పేరు మాత్రమే పాఠకులు బహుమతికి సూచించాలి. బ్యాలట్ పత్రాలను పోస్టుద్వారాగాని, మా ఏజెంట్లద్వారాగాని పంపవచ్చును.

**పాఠకులు విరివిగా ఓటింగ్‌లో పాల్గొని మీ అభిమాన నవలను గెలిపించండి!**

ఎడిటర్, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్టు బాక్సు నెం. 712, విజయవాడ—520 010

వంను చూసి నా హృదయం బాణం తగిలిన పక్షిలా విలవిలలాడిపోయింది. అతడికి కుడికాలు మోకాలి దగ్గర నుంచి లేదు. అతడు పీటలమీద పంచె కట్టుతో కూర్చున్నందున నేను సరిగా గమనించి ఉండలేదు. ఇప్పుడు కళ్ళముందు అతని అవిటితనం చూసి నమ్మలేకపోతున్నాను. ఈ వైపరీత్యం ఏమిటో– యింత అందమైన మనిషికి అవిటితనం కల్పించి భగవంతుడు యింత కర్కశంగా ఎందుకు శపించాడో అర్థం కాలేదు. సుదర్శనం అవిటితనం చూసి రాజు వెక్కిరింపుగా అన్న మాట గుర్తుకు వచ్చింది. నా హృదయం జాలితో నిండిపోయింది. అయినా మాల ఇటువంటి నిర్ణయం ఎందుకు తీసుకుంది? తన జీవితానికి తోడుగా ఓ అవిటి మనిషిని ఎందుకు కోరుకుంది? యింతటి త్యాగానికి ఎందుకు సిద్ధపడింది? పరిస్థితా? మరేదైనా ప్రలోభానికి లొంగిపోయిందా? సమాధానం దొరకని ప్రశ్నలు నా కేసి వచ్చే మాలను, కుంటుకుంటూ వచ్చే సుదర్శనంను చూసి ఆగిపోయాయి...

నుదుట కళ్యాణ తిలకం. బుగ్గన కాటుకతో మాల ముఖం పెళ్ళి కళతో ఉట్టిపడుతుంది. కొద్దిసేపటి క్రితం సుదర్శనం కట్టిన మంగళసూత్రం ఆకాశంలో మబ్బుల చాటున దాగిన చందమామలా ఆమె ధరించిన మధుపర్కాలలోంచి తొంగి చూస్తుంది. ఆమె కళ్ళల్లో సంతోషం-సిగ్గు. పెదవులపై చిరునవ్వును చిందిస్తూ 'మా బావ' అంది సుదర్శనంను పరిచయం చేస్తూ. ఆ మాట విని కాస్త తత్తరపడ్డాను. అయితే మాల పెళ్ళి చేసుకుంది తన బావనే అన్నమాట.

సుదర్శనం రెండు చేతులు జోడించి "నమస్కారం సార్. మీ గురించి మా మాల అప్పుడప్పుడు చెపుతూ ఉంటుంది. మిమ్మల్ని కలుసుకోవడం నాకు ఆనందంగా ఉంది" ఎంతో వినయంగా, ఆత్మీయంగా ఉంది అతడి మాట. నా ఎదురుగా నిలబడ్డ సుదర్శనం ముఖం యౌవనకాంతి లీనుతుంది. అతని చూపులో చురుకుదనం ఉంది. వాళ్ళిద్దరినీ అలానే చూస్తున్నాను. ఒకరిలో ఉన్న అందం ఆకర్షణ మరొకరితో పోటీపడుతున్నాయి. సుదర్శనంకు అవిటితనం లేకపోతే వీళ్ళకంటే ముచ్చటైన జంట ఈ ప్రపంచంలో మరొకటి ఉండదని అనుకోవడం అతిశయోక్తి ఎంతమాత్రం కాదు. మాల, సుదర్శనంల దాంపత్యం అనురాగమయం కావాలని మనస్సులో కోరాను.

"మాలా! నువ్వు వీరితో మాట్లాడుతూ వుండు. మా ఫ్రెండు వెళ్ళిపోతాడట. పంపించి వస్తాను" అన్నాడు సుదర్శనం.

సుదర్శనం వెళ్ళిన తరువాత మాలను ఏవో అడగాలనుకున్నాను. కాని అడగలేకపోయాను. స్పష్టంగాని ఆలోచన ఒక మనస్సును కొరుక్కు తింటుంది. మాల పెళ్ళాడింది 'బావ' నే కనుక ప్రేమ వివాహం కాకపోవచ్చు. కాని సుదర్శనంకు కాలు లేకపోవడం కొంత కొరతగానే కనిపిస్తుంది.

అడగకూడదనుకుంటూనే "ఆయన కాలు పాపం" అర్థోక్తిలో ఆగిపోయాను. నిర్మలమైన ఆకాశంలో మబ్బుతునక కనిపించి మాయమైనట్టు ఆమె ముఖంలో ఆవేదన దోబూచులాడింది. "ఏం చెప్పను సార్ అంతా నా దురదృష్టం. ఊహకు వాస్తవానికి పొంతన కుదరదనే సత్యం నా విషయంలో రుజువు అయింది. చిన్నతనంలో నా కోసం పుట్టిన మా బావ ఊపిరిలో ఊహలను కంటూ మొన్నటిదాకా గడిపాను. పెద్దవాళ్లు మా పరిణయం గురించి ఆలోచిస్తుండగానే నాకు బదులుగా బావను దురదృష్టం వరించింది. ఫలితంగా యూనివర్శిటీ నుంచి తిరిగి వస్తున్న బావ మొన్న బీచివద్దున జరిగిన బస్సు యాక్సిడెంట్‌లో చిక్కుకుని కాలుని పోగొట్టుకున్నాడు. ఈ దారుణ పరిణామానికి బావ తట్టుకోలేక పోయాడు. కళ్ళ ఎదుట కనిపించే అవిటితనం చూసుకుని క్రుంగిపోయి జీవితం అంటే భయపడే స్థాయికి చేరుకున్నాడు.

నా ఎదుట కనిపించాలంటే సిగ్గు, బాధతో మెలితిరిగిపోయేవాడు. ఆ బాధను నేను చూడలేక చూసి సహించే శక్తి లేక కుమిలిపోయేదాన్ని. అసలు మనిషి కష్టాలలో ఉన్నప్పుడు కావలసింది మరో మనిషి అండ, సహజమైన సానుభూతి. బావ కష్టాన్ని మరపించి కన్నీటిని తుడిచివేయడానికి బలవంతంగా. సినిమాలకని. షికార్లని నేనే తీసుకువెళ్ళేదాన్ని' చెప్పటం ఆపి ఒక క్షణం గట్టిగా ఊపిరి పీల్చింది.

"అసలు ఈ వివాహానికి బావ ససేమిరా ఒప్పుకోనన్నాడండి. తన జీవితంలో మరో వ్యక్తి రావడానికి వీల్లేదన్నాడు. కుంటి మనిషికి పెళ్ళెందుకన్నాడు. నేను ఏరికోరి కష్టాలను, కన్నీటిని కోరుకుంటున్నానని అన్నాడు. చివరకు చెప్పగా చెప్పగా సరే నన్నాడు. మళ్ళీ అంతలోనే మనస్సు ఎక్కడ మార్చుకుని కాదంటాడనే భయం చేత నేనే తొందరపడి ముహూర్తం పెట్టించాను.

నేను అనుకున్నటుగానే మూడు ముళ్ళు నా మెడలో పడ్డాయి. యిక నాకు ఏ భయమూ లేదు– ఇక బావకు కాలు లేదంటారా? .... జీవితాన్ని నడిపించేందుకు నేనున్నాను కదా... దాని అవసరమేమిటి చెప్పండి?" అంది కళ్ళను గుండ్రంగా త్రిప్పుతూ. ఆ కళ్ళలో అనురాగపు వెలుగు. సీతకన్నా సహనం కనిపించాయి నాకు. అవునన్నట్టు తల ఊపాను. ★



దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం. అంగము చిన్నదై, అవసర కాలమందు అశక్తత. శుక్లనష్టము. నపుంసకత్వము. హెర్నియా, చర్మ వ్యాధులు. పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. పరిశీలనం (బుడ్డ) మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి. డా॥ దేవర, ఫోన్: 551. మార్వాడి గుడివద్ద. తెనాలి. బ్రాంచి 9-డి. శివాజీ స్ట్రీట్, మద్రాస్-17.

SUVARNA

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విలేపనముతో
చికిత్సను పొందండి
–శస్త్రచికిత్స
అవసరములేదు!